# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.26.09.2018.**

## గుట్టు చప్పడు కాకుండా నడుపుతున్న వ్యభిచార గృహాలపై టాస్క్‌ఫోర్సు మరియు సి.ఐ.డి పోలీసు వారి సంయుక్త దాడులు

**దాడులలో ముగ్గురు నిర్వాహకులు 8 మంది యువతులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి 11 సెల్‌ఫోన్‌లు, ఒక మోటారుసైకిల్ మరియు రూ.7,400 నగదు స్వాధీనం**

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న వివిధ రకాల చట్టవ్యతిరేక కార్యకలాపాలపై వచ్చిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్సు మరియు సి.ఐ.డి పోలీసువారి సంయుక్తంగా దాడులు నిర్వహించి విజయవాడ నగరంలోని సత్యన్నారాయణపురం మరియు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలలో గుట్టుచప్పుడు కాకుండా నడుపుతున్న వ్యభిచార గృహాలపై ది.26.09.2018న దాడులు జరిపి వాటిని నిర్వహిస్తున్న ముగ్గురు నిర్వాహకులను మరియు 8 మంది యువతులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి నుండి 11 సెల్‌ఫోన్‌లు, ఒక మోటారు సైకిల్ మరియు రూ.7,400 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...విజయవాడ టాస్క్‌ఫోర్స్ మరియు సి.ఐ.డి పోలీస్‌వారికి రాబడిన పక్కాసమాచారం మేరకు ఒకే సారిగా రెండు బృందాలుగా ఏర్పడి సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మధురానగర్, వి.వి.నరసారావు రోడ్డులో ఒక ఇంటిలో **బత్తుల శ్రీనివాసరావు(32)** అను అతను విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాల నుండి నలుగురు యువతులను తీసుకుని వచ్చి వారితో వ్యభిచారం నిర్వహిస్తుండగా వారిని టాస్క్‌ఫోర్సు మరియు సి.ఐ.డి వారు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫిష్ మార్కెట్ సమీపంలోని శిల్పారామం వీధిలోని ఒక ఇంటిలో వ్యభిచారం నడుపుతున్న **చల్లా జ్యోతి(34)** అను అమె విజయవాడ, గుంటూరు నుండి ముగ్గురు యువతులను తీసుకుని వచ్చి వ్యభిచారం నిర్వహిస్తుండగా టాస్క్‌ఫోర్సు మరియు సి.ఐ.డి పోలీసు వారు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. మరియు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జక్కంపూడి వై.ఎస్.ఆర్. కాలనీలోని ఒక ఇంటిలో **సైయద్ యాస్మిన్(45)** అను ఆమె విజయవాడ, భవానీపురానికి చెందిన ఒక యువతిని తీసుకుని వచ్చి వ్యభిచారం నిర్వహిస్తుండగా టాస్క్‌ఫోర్సు మరియు సి.ఐ.డి పోలీసు వారు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్దనుండి 11 సెల్‌ఫోన్‌లు, ఒక మోటారు బైకును మరియు రూ.7,400 నగదును స్వాధీన పరుచుకుని వారిని సంబందిత పోలీస్‌స్టేషన్‌లైన సత్యన్నారాయణపురం, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లలో అప్పగించడం జరిగింది.

పై ముగ్గురు నిర్వాహకులు విజయవాడ నగరంలోని వేరు వేరు ప్రాంతాలలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మరియు ఇల్లు గడవక ఎటువంటి పోషణ లేని యువతులను చారదీసి వారికి మాయమాటలు మరియు డబ్బులను ఆశ చూపించి వ్యభిచార వృత్తిలోకి దించి వారి ద్వారా అక్రమ మార్గంలో డబ్బులను సంపాదిస్తూ యువతుల బంగారు భవిష్యత్తును వీరు నాశనం చేస్తున్నారు.

విజయవాడ నగరంలో ఇటువంటి వ్యభిచార కార్యకలాపాలు గురించి ఎవరికైనా సమాచారం ఉన్న ఎడలా పోలీస్ కంట్రోల్ రూం :2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, చేరువ నేర నియంత్రణ అవగాహన రథం మరియు మహిళారక్షక్‌కు గాని సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన ఎడలా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు తెలియజేశారు.

-- xx --